క్లుప్తంగా

అనాథలకు చేయూతనివ్వాలి

మహబూబాబాద్ అర్బన్: అనాథ పిల్లలకు తమ వంతుగా చేయూతనిచ్చి ఆర్థికంగా ఆదుకోవాలని ఎంఎస్పీ జిల్లా కోఆర్డినేటర్ గుగ్గిల పీరయ్య అన్నారు. జిల్లా కేంద్రంలోని వేల్పూల సత్యనారాయణ కాలనీలోని దైవకృప అనాథ శరణాలయంలో ఆదివారం పిల్లలకు అల్పాహారం అందించారు. కార్యక్రమంలో అనాథ శరణాలయం ఫౌండర్ బానోత్ లోకేష్, రజియా, కత్తుల రేణుక, తదితరులు పాల్గొన్నారు.

హనుమాన్ చాలీసా పారాయణం

గార్ల: ధనుర్మాసోత్సవాలను పురస్కరించుకొని గార్లలోని లక్ష్మీనారాయణస్వామి దేవాలయంలో ఆదివారం 108 పర్యాయాలు హనుమాన్ చాలీసాను పఠించారు. ఈసందర్భంగా ఆయలంలోని ఆంజనేయస్వామి ఎదుట వేమిశెట్టి శ్రీనివాస్ కవిత దంపతులు పీటలపై కూర్చోగా, శ్రీరామనామ భజన మండలి బృందంచే చాలీసా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో అర్చకులు కేఎల్ఎన్ చార్యులు, భజన మండలి బృందం సభ్యులు పాల్గొన్నారు.

ఉత్తమ విద్యార్థికి సన్మానం



మహబూబాబాద్ రూరల్: జిల్లా కేంద్రానికి చెందిన మాలె వేణుమాధవ్‌శ్రీకళ దంపతుల కుమార్తె హర్షిత ఎంబీబీఎస్ పూర్తి చేసుకుని న్యూ ఢిల్లీలోని ఆల్ ఇండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ వారు నిర్వహించిన పీజీ పరీక్షల్లో 1289 ర్యాంకు సాధించింది. ఈసందర్భంగా హర్షితను ఐవీఎఫ్ ఆధ్వర్యంలో సన్మానించారు. ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు గర్రెపెల్లి వెంకటేశ్వర్లు (జీవీఎల్), ఐవీఎఫ్ జిల్లాశాఖ సభ్యులు పాల్గొన్నారు.

నివాళి

బయ్యారం: మాజీ వైస్ ఎంపీపీ, ఎన్డీ నాయకులు తుడుం రామయ్య వర్ధంతి సందర్భంగా ఆదివారం బయ్యారంలోని ఆయన స్మారక స్థూపం వద్ద ఎన్డీ నాయకులు నివాళులర్పించారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి గౌని ఐలయ్య, మదార్, భిక్షం, వీరభద్రం, రాకేష్, అనురాధ, రేణుక, తిరుమలేష్, ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

మహబూబాబాద్ అర్బన్: జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ స్టేడియంలో ఈనెల 3వ తేదీన జిల్లా స్థాయి యువజన ఉత్సవాలు, జిల్లా యువజన క్రీడల శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు ఆసక్తి గల యువతీ యువకులు దరఖాస్తులు చేసుకోవాలని జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి అనిల్ గౌడ్ ఆదివారం తెలిపారు. ఆసక్తిగల 15 నుంచి 29 సంవత్సరాల వయసులోపు ఉన్న గ్రామీణ ప్రాంతాలకు చెందిన యువతీ యువకులు, 93900 10949, 96400 51306 నంబర్లకు ఫోన్ చేసి దరఖాస్తు వివరాలు తెలపాలన్నారు. అంశాలు జానపద గీతాలు, నృత్యాలు, కబడ్డీ పోటీలు, హిందీ, ఇంగ్లిష్ భాషలో ఉపన్యాస పోటీలు ఉంటాయన్నారు. పూర్తి వివరాలకు మహబూబాద్ జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ స్టేడియంలో ఉన్న జిల్లా యువజన క్రీడల శాఖ కార్యాలయాన్ని సంప్రదించాలన్నారు.

4న ఆలయ వార్షికోత్సవం

మరిపెడ రూరల్: మరిపెడ మండలం బీచ్‌రాజ్‌పల్లి శివారు కొండపై గల అభయాంజనేయ స్వామి దేవాలయ ద్వితీయ వార్షికోత్సవ వేడుకలను ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఈ నెల 4న నిర్వహించన్నారు. విగ్రహ ప్రతిష్ఠాపక వ్యవస్థాపకులు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపుడి నవీన్ ఆధ్వర్యంలో ఆలయంలో వేదపండితులచే పూజా కార్యక్రమాలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు అందించనున్నారు. వార్షికోత్సవ వేడుకలకు హాజరైన భక్తులకు మధ్యాహ్నం మహాఅన్నదాన కార్యక్రమాన్ని ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించనున్నారు.

బీసీ రిజర్వేషన్ల శాతం పెంచాలి



మరిపెడ: బీసీలకు 50శాతం రిజర్వేషన్‌లు పెంచి క్రిమిలేయర్ విధానాన్ని ఎత్తివేయాలని బహుజన సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షుడు తేజావత్ అభినాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మరిపెడలోని ఆర్అండ్‌బీ అతిథిగృహం ముందు ఆదివారం కోటి సంతకాల సేకరణ కార్యక్రమం చేపట్టారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రిజర్వేషన్ల పెంపు విషయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కాలయాపన చేస్తున్నాయన్నారు. కార్యక్రమంలో నాయకులు ఐనాల పరశురాములు, కృష్ణమూర్తి, గుగులోతు బాసు, మాదారపు మల్లేష్, మాదే నాగరాజు, పోలేపాక ప్రవీణ్, బానోతు నరేష్, తదితరులు పాల్గొన్నారు.

సందడిగా న్యూఇయర్ వేడుకలు




మహబూబాబాద్ రూరల్: వేణుగోపాలస్వామి ఆలయంలో పూజల్లో పాల్గొన్న భక్తులు



బయ్యారం: పోలీస్‌స్టేషన్ ఎదుట ముగ్గు వేస్తున్న ఎస్సై రమాదేవి, సిబ్బంది



మహబూబాబాద్ రూరల్: అనంతాద్రి ఆలయం వద్ద భక్తులు..



కేసముద్రం: మహిళ వేసిన ముగ్గు



కురవి: వీరభద్రస్వామి ఆలయంలో..



మరిపెడ రూరల్: గ్రంథాలయ చైర్మన్ దంపతులకు శుభాకాంక్షలు తెలుపుతున్న ప్రజాప్రతినిధులు



గార్ల: ఎస్సీ బాలుర వసతి గృహంలో కేక్ కట్ చేస్తున్న ఎస్సై వెంకన్న



తొర్రూరు: నూతన సంవత్సర వేడుకల్లో పోలీసులు, స్థానికులు



దోర్నకల్: బాణాసంచా కాలుస్తున్న బీఆర్ఎస్ నాయకులు



మహబూబాబాద్ రూరల్: సీఎస్ఐ చర్చిలో మాట్లాడుతున్న కాంతారావు



కురవి: ఆశ్రమ పాఠశాల ఎదుట ముగ్గు వేస్తున్న బాలికలు

మహబూబాబాద్ రూరల్: నూతన సంవత్సరం 2023రాకను పురస్కరించుకుని పట్టణంలోని పలు దేవాలయాలు, చర్చిల్లో స్వాగత వేడుకలను ఆదివారం ఆనందోత్సాహాల మధ్య నూతన సంవత్సర వేడుకలను ప్రజలు జరుపుకున్నారు. పట్టణంలోని సీఎస్ఐ చర్చిలో పాస్ట్రేట్ చైర్మన్ రెవరెండ్ ఫాదర్ జి.జె.కాంతారావు ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి, భక్తులకు శుభాకాంక్షలు తెలిపారు. వేణుగోపాలస్వామి దేవాలయం, సీతారామచంద్రస్వామి దేవాలయం, మహేశ్వరీ భవన్‌లో మార్వాడి యువమంచ్, సఖి మండలి, మార్వాడి సమాజ్ సభ్యులు భజనలు చేస్తూ, భక్తి పాటలు ఆలపిస్తూ, శ్రీసాయి మందిరంలో భక్తులు కేక్ కట్‌చేసి శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

మరిపెడ: మరిపెడ మున్సిపాలిటీ పరిధిలో నూతన సంవత్సర వేడుకలు ప్రజలు యువతీయువకులు ఘనంగా జరుపుకున్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా సీఐ సాగర్ నేతృత్వంలో ఎస్సై పవన్ బందోబస్త్ నిర్వహించారు.

తొర్రూరు: మండల వ్యాప్తంగా నూతన సంవత్సర వేడుకలు సందడిగా జరుపుకున్నారు. విద్యుత్ వెలుగులు, టపాసుల మోతలు, యువత కేరింతల నడుమ నూతన సంవత్సరం ప్రారంభమైంది.

పెద్దవంగర: నూతన సంవత్సర వేడుకలను మండల వ్యాప్తంగా చిన్న పెద్ద అని తేడా లేకుండా ఘనంగా జరుపుకున్నారు. ఆదివారం మండల కేంద్రంలో పాలకుర్తి దేవస్థాన చైర్మన్ విలేకరులతో మాట్లాడారు. నూతన సంవత్సరంలో ప్రజల అందరికి శుభాలు కలగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ రాజు కల్పన, ఎంపీటీసీ విజయ సోమన్న, ఓంకార్, తదితరులు పాల్గొన్నారు.

కేసముద్రం: మండల కేంద్రంలో ఇళ్ల ముందర ఆకట్టుకునే విధంగా 2023 నూతన సంవత్సరం ముగ్గులు వేశారు. కొత్త సంవత్సరం సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లును పంపిణీ చేశారు.

ప్రజాప్రతినిధుల శుభాకాంక్షలు

మరిపెడ రూరల్: మరిపెడ మండలం బీచ్‌రాజ్‌పల్లి గ్రామంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ గుడిపుడి నవీన్, మంజుల దంపతులకు మరిపెడ ప్రజాప్రతినిధులు ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా చైర్మన్ దంపతులను శాలువాతో సత్కరించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అరుణరాంబాబు, జెడ్పీటీసీ శారదరవీందర్‌నాయక్, వైస్ ఎంపీపీ అశోక్‌రెడ్డి, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు రఘురాములు, నారాయణ, కొమ్ము నరేష్, పీఏసీఎస్ డైరెక్టర్ బాలకిషన్ తదితరులు పాల్గొన్నారు.

వీరన్న సన్నిధిలో పోటెత్తిన భక్తులు

కురవి: మండల కేంద్రంలోని భద్రకాళీ సమేత శ్రీ వీరభద్రస్వామి ఆలయంలో నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని స్వామివారిని దర్శించుకునేందుకు భక్తులు ఆదివారం పోటెత్తారు. ఆలయంలో భక్తులు బారులుదీరారు. ఉదయం నుంచే భక్తులు గుడికి వచ్చి స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు.

అనంతాద్రిలో భక్తుల పూజలు

మహబూబాబాద్ రూరల్: నూతన సంవత్సర ప్రారంభాన్ని పురస్కరించుకుని మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని అనంతాద్రి జగన్నాథ వెంకటేశ్వర స్వామి వారి దేవాలయంలో ఆదివారం వివిధ ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో వచ్చి స్వామివారు, అమ్మవార్లను దర్శించుకుని పూజలు చేశారు.

బయ్యారం: మండలంలోని పలు గ్రామాల్లో మహిళలు తమ ఇంటి ముందుట రంగులతో ముగ్గులు వేయగా యువకులు కేక్‌లను కట్ చేశారు. బయ్యారం పోలీస్‌స్టేషన్ ఆవరణంలో నూతన సంవత్సరంను స్వాగతిస్తూ ఎస్సై రమాదేవి మహిళా సిబ్బందితో ముగ్గులు వేశారు.

గార్ల: గార్లలోని ఎస్సీ బాలుర వసతిగృహంలో నూతన సంవత్సర వేడుకలను అర్ధరాత్రి ఘనంగా జరుపుకున్నారు. వసతిగృహంలో సర్పంచ్ అజ్మీర బన్సీలాల్, ఎస్సై బానోత్ వెంకన్న లు నూతన సంవత్సర కేక్‌ను కట్ చేసి మిఠాయిలు పంచారు.

కురవి: సీరోలు, కురవి మండలాల్లోని వివిధ గ్రామాల్లో నూతన సంవత్సర 2023 వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు.

దోర్నకల్: డోర్నకల్‌లో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో టీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు నున్నా రమణ, పట్టణ అధ్యక్షులు కత్తెరసాల విద్యాసాగర్, మున్సిపల్ చైర్మన్ వాంకుడోత్ వీరన్న, వైస్ చైర్మన్ కేశబోయిన కోటిలింగం, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

4న సంఘర్ష యాత్ర సభ



సమావేశంలో మాట్లాడుతున్న ఉపేందర్

మహబూబాబాద్ అర్బన్: ఆటో, టాక్సీ, స్కూల్ బస్, ట్రాక్టర్ తదితర రవాణ రంగంలో పనిచేస్తున్న కార్మికుల సంక్షేమం కోరుతూ ఈనెల 4వ తేదీన మానుకోట జిల్లా కేంద్రంలో ఆర్టీసీ బస్టాండ్ వద్ద జరిగే సంఘర్ష యాత్ర సభను విజయవంతం చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్ పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలోని సంఘ కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజలను, సరుకులను సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చుటకు అనునిత్యం పాటుపడుతున్న రవాణ రంగ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆర్టీసీని పరిరక్షించాలని, ఆర్టీసీ కార్మికుల ఉద్యమంపై ఆంక్షలు ఎత్తివేయాలని, సంక్షేమ బోర్డు ఏర్పాటు తదితర సమస్యల పరిష్కారం చేయాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షుడు ఆకుల రాజు, ట్రాన్స్‌పోర్ట్ యూనియన్ జిల్లా కార్యదర్శి సమ్మెట రాజమౌళి, పట్టణ కన్వీనర్ కుమ్మరి కుంట్ల నాగన్న, బానోత్ సీతారాం నాయక్, శ్రీనివాస్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఎక్స్‌గ్రేషియా చెల్లించాలి



మిర్చితోటను పరిశీలిస్తున్న నాయకులు

గార్ల: మిర్చితోటకు తెగుళ్లు సోకి దెబ్బతినడంతో ఆత్మహత్య చేసుకున్న సిద్దబోయిన సత్యనారాయణ కుటుంబాన్ని ప్రభుత్వం రూ.25లక్షలు ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని ఇల్లందు నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జ్ చీమల వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈమేరకు ఆదివారం మండలంలోని నగరం గ్రామంలో మృతుడి ఇంటికి వెళ్లి భార్య పొట్టెమ్మకు ఆయన ఆర్థిక సహాయం అందజేశారు. అనంతరం మృతుడు సాగుచేసిన మిర్చితోటను ఆయన పరిశీలించారు. తోటకు నల్లతామర పురుగు ఆశించి తోట పూర్తిగా దెబ్బతినడంతోనే సత్యనారాయణ ఆత్మహత్య చేసుకున్నాడని తెలిపాడు. ఆయన వెంట పార్టీ మండల అధ్యక్షుడు దనియాకుల రామారావు, సైదులు, సామ్రాట్, నగేష్, శ్రీను, ఎర్రయ్య, సమ్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

క్యాలెండర్, డైరీల ఆవిష్కరణ



మహబూబాబాద్ అర్బన్: క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న అసోసియేషన్ సభ్యులు



మహబూబాబాద్: క్యాలెండర్లను ఆవిష్కరిస్తున్న నాయకులు



గార్ల: టీపీటీఎఫ్ సంఘం డైరీలను ఆవిష్కరిస్తున్న సంఘం నాయకులు



బయ్యారం: క్యాలెండర్, డైరీ ఆవిష్కరిస్తున్న నాయకులు

మహబూబాబాద్ అర్బన్: జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ స్టేడియంలో ఆదివారం కాళోజీ వాకర్స్ అసోసియేషన్ 2023 నూతన సంవత్సరం క్యాలెండర్, డైరీని సంఘం గౌరవ అధ్యక్షుడు డాక్టర్ డోలి సత్యనారాయణ, గౌరవ సలహాదారులు మైస నాగయ్య ఆవిష్కరించారు. కార్యక్రమంలో వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు నామిరెడ్డి వెంకట్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి పెద్ది వెంకన్న, కోశాధికారి పట్టాభి లక్ష్మయ్య, సమన్వయకర్త సోమ విష్ణువర్ధన్, సభ్యులు పాల్గొన్నారు.

బయ్యారం: అనేక సంవత్సరాలుగా పరిష్కారానికి నోచుకోకుండా ఉన్న ఉపాధ్యాయ సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని టీపీటీఎఫ్ జిల్లా కార్యదర్శి కొమిరె ఉప్పలయ్య డిమాండ్ చేశారు. ఆదివారం బయ్యారంలోని బాలుర ఉన్నత పాఠశాలలో టీపీటీఎఫ్ క్యాలెండర్, డైరీని ఆవిష్కరించారు. కార్యక్రమంలో నాయకులు మీరా, వేణుగోపాల్‌రెడ్డి, లక్ష్మయ్య, హన్మంతు, వెంకటేశ్వర్లు, వెంకటస్వామి, రవీందర్, మౌలా పాల్గొన్నారు.

ఐక్యంగా ఉద్యమించాలి

మహబూబాబాద్: కార్మికులంతా ఐక్యంగా ఉద్యమిస్తేనే సమస్యలు పరిష్కారం అవుతాయని సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీశైలం, సంఘం గౌరవ అధ్యక్షుడు బి.శంకర్ అన్నారు. స్థానిక భవన నిర్మాణ కార్మిక సంఘం కార్యాలయంలో సంఘం నూతన సంవత్సర క్యాలెండర్‌ను నాయకులు ఆదివారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఉస్మాన్, లాలు, యాకయ్య, సాంబయ్య, యూసుఫ్ తదితరులు పాల్గొన్నారు.

మహబూబాబాద్ రూరల్: విశ్వకర్మ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ (వేవా) నూతన సంవత్సర క్యాలెండర్‌ను జిల్లా కేంద్రంలోని వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయంలో ఆదివారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో విశ్వకర్మ పెద్దలు రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు రత్నమాచారి, రిటైర్డ్ జిల్లా అధికారి ఉపేంద్రచారి, రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు లక్ష్మణాచారి, సోమనర్సయ్య పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల పదోన్నతులు చేపట్టాలి

గార్ల: సంక్రాంతి సెలవుల్లో ఉపాధ్యాయులకు పదోన్నతులు చేపట్టాలని టీపీటీఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి జి బాలాజీనాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక టీపీటీఎఫ్ కార్యాలయంలో సంఘ డైరీలు, క్యాలెండర్లను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. కార్యక్రమంలో సంఘం నాయకులు శీలంశెట్టి వెంకటేశ్వర్లు, రాములు, అజ్మీర సామా, వజ్రం నాగేశ్వరరావు పాల్గొన్నారు.

ఎంపీ కవిత జన్మదిన వేడుకలు



కుటుంబ సభ్యులతో కలిసి కేక్ కట్ చేస్తున్న ఎంపీ కవిత

మహబూబాబాద్/నెల్లికుదురు/కురవి/మరిపెడ/డోర్నకల్: ప్రజలంతా సుఖశాంతులలో జీవించాలని ఎంపీ మాలోత్ కవిత అన్నారు. ఆదివారం ఆమె జన్మదినం సందర్భంగా జిల్లా కేంద్రంలోని కురవి రోడ్డులో గల ఆర్వోబీ నుంచి ఎంపీ క్యాంపు కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ముత్యాలమ్మ గుడి సెంటర్‌లో క్రేన్ సహాయంతో అభిమానులు కార్యకర్తలు, నాయకులు కవితకు గజమాల వేసి సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. స్థానిక ఎంపీ క్యాంపు కార్యాలయంలో ఆమె కేక్‌కట్ చేశారు. కురవిలోని భద్రకాళీ సమేత శ్రీ వీరభద్రస్వామిని దర్శించుకుని ఎంపీ ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అయ్యప్పస్వామి ఉత్సవ విగ్రహం ఊరేగింపు

నెల్లికుదురు: స్వామియే శరణమయ్యప్ప అంటూ అయ్యప్పస్వాములు చేసిన శరణ గోష మండలంలోని చిన్ననాగారం గ్రామంలో మారుమ్రోగింది. ఆదివారం మీత్యతండా సర్పంచ్ నరేష్ అయ్యప్ప స్వామి చిన్ననాగారం ముత్యాలమ్మ తల్లులకు ఆలయంలో పట్టు వస్త్రాలు సమర్పించారు. అనంతరం అయ్యప్ప స్వామి ఉత్సవ విగ్రహాన్ని పూలమాలతో రథం అలంకరించి వాడవాడలా ఊరేగించారు. కార్యక్రమంలో సర్పంచ్ జయపాల్‌రెడ్డి, గురుస్వాములు రమేష్, సుధాకర్ పాల్గొన్నారు.

సన్మానం

మరిపెడ: మరిపెడ, ఉగ్గంపెల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో నాలుగు సంవత్సరాలుగా కాంట్రాక్ట్ వైద్యాధికారిగా ప్రజల మన్ననలు పొందిన గుగులోతు రవికుమార్ ప్రభుత్వ వైద్యాధికారిగా నియమిస్తూ ఉత్తర్వులు రావడంతో స్థానికుడైన రవికుమార్‌ను మిత్రులు సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో సంపత్, యాదగిరి, శంకర్, సప్దార్, రమేష్, కృష్ణ, తారుమలేష్ పాల్గొన్నారు.

గిరిజనేతరుడిపై కేసు నమోదు చేయాలి



పోలీస్‌స్టేషన్ ఎదుట ఆందోళన చేస్తున్న ఆదివాసీలు, నాయకులు

గూడూరు: ఏజెన్సీ గ్రామాల పరిధిలోని చేపల చెరువులలో ఆదివాసీలకు హక్కు లేదంటూ ఆడ్డు పడుతున్న గిరిజనేతరుడు, ముదిరాజ్ సంఘం పెద్ద పాండవుల మల్లయ్యపై కేసు నమోదు చేయాలని తుడుందెబ్బ రాష్ట్ర అధ్యక్షుడు ఈసం సుధాకర్, రాష్ట్ర కార్యదర్శి పడిగె నాగేశ్వర్‌రావు కోరారు. మండల కేంద్రంలోని పోలీసుస్టేషన్ ఎదుట ఆదివారం మత్రిమిట్ట ఆదివాసీలతో కల్సి వారు ఆందోళన చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. కొన్ని ఏళ్లుగా ఏజెన్సీ గ్రామాలలో ఆదివాసీలు పీసా గ్రామ సభల తీర్మానం ప్రకారం చాపలు పట్టుకుంటున్నారు. అలాంటి వారిపై పాండవుల మల్లయ్య అనే వ్యక్తి కోర్టు ఉత్తర్వుల ద్వారా అడ్డుపడుతూ వారిని భయభ్రాంతులకు గురిచేస్తున్నాడని ఆరోపించారు. ఈ విషయమై గతంలో పోలీసులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడంలేదని, ఈవిషయమై పోలీసులు స్పందించి అతనిపై చర్యలు చేపట్టాలని కోరారు. కార్యక్రమంలో తుడుందెబ్బ నాయకులు బొల్లి సారయ్య, పూనెం ఎర్రయ్య, పూనెం యాకయ్య, బండనారాయణ, వాసం వెంకటేశ్వర్లు, ఐలబోయిన వెంకటేశ్వర్లు, రమేష్, సునిల్, నాగేశ్, మల్లయ్య పాల్గొన్నారు.

జీపీ కార్మికులకు దుప్పట్ల అందజేత



దుప్పట్లు అందజేస్తున్న ఎస్సై, ప్రజాప్రతినిధులు

గార్ల: జస్ట్ ఫర్ లివింగ్ సొసైటీ ఆధ్వర్యంలో కరోనా కష్టకాలంలో ప్రాణాలు సైతం లెక్కచేయకుండా విధులు సమర్థంగా నిర్వహించిన గార్ల మేజర్ గ్రామ పంచాయతీ కార్మికులకు ఆదివారం పంచాయతీ కార్యాలయంలో దుప్పట్లు, బిర్యాని ప్యాకెట్లను ప్రజాప్రతినిధుల చేతుల మీదుగా అందజేశారు. అనంతరం వారిని సన్మానించారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ అజ్మీర బన్సీలాల్, సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షుడు సీతారాం, పీఏసీఎస్ చైర్మన్ దుర్గాప్రసాద్, వైస్ చైర్మన్ లక్ష్మణ్‌నాయక్, ఎస్సై వెంకన్న, ఉపసర్పంచ్ మహేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

క్రీడలతో ఉద్యోగ అవకాశాలు



తొర్రూరు: క్రీడలపై ఆసక్తి పెంపొందించుకోవాలని రైతుబంధు సమితి మండల కోఆర్డినేటర్ అనుమాండ్ల దేవేందర్‌రెడ్డి అన్నారు. మండలంలోని కంఠాయపాలెం గ్రామంలో ఈడీఆర్ వారియర్స్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జిల్లా స్థాయి క్రికెట్ క్రీడోత్సవాలు ఆదివారంతో ముగిసాయి. విజేతలుగా మహబూబాబాద్ జట్టు, కంఠాయపాలెం జట్టు నిలిచాయి. ముఖ్య అతిథిగా హాజరైన దేవేందర్‌రెడ్డి మాట్లాడుతూ క్రీడల్లో ప్రతిభ కనబరిస్తే ఉద్యోగ, ఉపాధి అవకాశాలు దక్కుతాయన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ గోసంగి భాస్కర్, నాయకులు ఎర్ర సంపత్, నవీన్, ఎర్రం రాజు, క్రాంతి, అనిల్, సోమన్న, శ్రీకాంత్ పాల్గొన్నారు.